మన
భానుపురి
ఇది సూర్యాపేట వార్తల ఉషాకిరణం

ఆదివారం 11 అక్టోబర్ 2026 ఎడిటర్ :- బచ్చు పురుషోత్తం పేజీలు :- 2

ఎంగిలి పువ్వు వేడుకల్లో మహిళాలోకం



-ఘనంగా ప్రారంభమైన తొమ్మిదిరోజుల పూల జాతర

భానుపురి /సూర్యాపేట ప్రతినిధి

ఒక్కేసి పువ్వేసి సందమామ... ఒక్క జాములాయె సందమామా... శ్రీ గౌరీ నీ పూజ ఉయ్యాలో...చేయ బూనితిమమ్మ ఉయ్యాలో అంటూ బతుకమ్మ సంబురాలు మొదలయ్యాయి. తొమ్మిదిరోజుల పాటు సాగే వేడుకల్లో తొలిరోజు శనివారం ఎంగిలిపువ్వు బతుకమ్మను మహిళలు ఘనంగా నిర్వహించారు తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చి గౌరవమ్మను పూజించి ఆడ బిడ్డలంతా ఆట పాటలతో పండుగను అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. లయబద్ధంగా సాగే పాటలు, చప్పట్లతో ఊరు వాడ మర్మోగగా పెద్ద ఎత్తున తరలివచ్చిన మహిళలతో పండుగ శోభ ఉట్టిపడింది. ఎంగిలిపూల బతుకమ్మతో పాటు ప్రకృతి ఆరాధన సంబురాలు శనివారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. మహిళలు, యువతులు తీరొక్క పూలతో అందంగా బతుకమ్మలను పేర్చి ఒక్క చోట కూడి ఉత్సాహంగా ఆడి పాడారు. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో అంటూ చప్పట్లు కోలాటాలతో హుషారెత్తించారు. అనంతరం చెరువులు, కుంటలు, కాలువల్లో నిమజ్జనం చేశారున. సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగిన బతుకమ్మ వేడుకల్లో మున్సిపల్ చైర్పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ, రాష్ట్ర టూరీజం చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, ఏఐసీసీ నాయకులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ ఉల్లా, కౌన్సిలర్ డాక్టర్ రామమూర్తి,పాల్గొని బతుకమ్మ సంబురాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కోరుతూ శుభాకాంక్షలు తెలిపారు. మహిళలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సూర్యాపేట మున్సిపాల్టీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేయగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా పోలీసులు పటిష్ట బందోబస్తు నిర్వహించారు. ఆయా వార్డుల్లో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో ఆయా వార్డుల కౌన్సిలర్లు, వార్డు పెద్దలు పాల్గొన్నారూ.

బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవానికి ప్రతీక

-కుటుంబ సభ్యులతో కలిసి ఇంట్లో బతుకమ్మను పేర్చిన డీసీసీ కోశాధికారి కక్కిరేణి శ్రీనివాస్

భానుపురి /సూర్యాపేట టౌన్

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవానికి ప్రతీక అని డీసీసీ కోశాధికారి కక్కిరేణి శ్రీనివాస్ అన్నారు. ఎంగిలిపూల బతుకమ్మ పండుగను పురస్కరించుకుని తన తల్లి, చెల్లి, బావ, భార్య, బిడ్డతో కలిసి తన ఇంట్లో బతుకమ్మను పేర్చే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. తెలంగాణ ఆడపడుచులు ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకునే బతుకమ్మ పండుగ ప్రకృతితో మమేకమైన గొప్ప సంప్రదాయమని పేర్కొ న్నారు. రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి, వాటి చుట్టూ చేరి సంప్రదాయ పాటలు పాడుతూ, ఆటపాటలతో సంబరాలు జరుపుకోవడం తెలంగాణ సంస్కృతిలో ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉందన్నారు. పండుగ సందర్భంగా తెలంగాణలోని మహిళలు, యువతులు కాలనీలు, కూడళ్లు, గ్రామాలు, చెరువుల వద్ద పెద్ద సంఖ్యలో ఒకచోట చేరి బతుకమ్మ ఆడుతూ సందడి చేస్తారని తెలిపారు. పూలను పూజిస్తూ ప్రకృతికి కృతజ్ఞతలు తెలిపే ఈ పండుగ తెలంగాణ ప్రజల జీవన విధానంలో విడదీ యలేని భాగమని పేర్కొ న్నారు. కుటుంబ సభ్యుల ందరితో కలిసి బతుకమ్మను పేర్చుడం ఆనం దాన్ని కలిగించడంతోపాటు కుటుంబ బంధాలను మరింత బలోపేతం చేస్తుందని అన్నారు. ఈ సంద ర్భంగా సూర్యాపేట జిల్లా ప్రజలకు, తెలంగాణ ఆడప డుచు లకు కక్కిరేణి శ్రీనివాస్ ఎంగిలిపూల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. బతుకమ్మ పండుగను ప్రతి ఒక్కరూ ఆనందోత్సాహాలతో, సంప్రదాయబద్ధంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు

అభయ సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదానం

భానుపురి/ సూర్యాపేట కల్చరల్

మహాలయ అమావాస్యను పురస్కరించుకొని సూర్యాపేట జిల్లా కేంద్రంలోని అలంకార్ సెంటర్లో అభయ సేవా సమితి ఆధ్వర్యంలో శనివారం పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా అభయ సేవా సమితి అధ్యక్షులు తోట శ్యాంప్రసాద్ మాట్లాడుతూ మహాలయ అమావాస్య రోజున పితృ దేవతల ఆశీర్వాదం కోసం ప్రతి యేటా అన్నదానం చేస్తున్నట్లు తెలిపారు. ఈ రకంగా పేదల ఒక పూట ఆకలి తీర్చడం వరంగా బావిస్తు న్నామన్నార. ఈ అన్నదాన కార్యక్రమానికి సహకరించిన దాతలకు, అభయ సేవా సమితి సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అభయ సేవా సమితి సభ్యులు గుడిపాటి సురేష్, గుండా శంకర్, బక్కవరపు శ్రీను, దేవరశెట్టి సత్యనారాయణ, గజ్జల మురళి, టివిటి రంగనాథ్, తోట శ్రీను, అర్వపల్లి వెంకన్న, బూర్లె మదుసూదన్, మురారిశెట్టి శ్రీదర్, పొన్నాల ఉదయ్, పోతుగంటి మనోహర్, ఓరుగంటి శ్రీను తదితరులు ఉన్నారు.

చిన్నారుల ఆధ్యాత్మిక శోభ

భానుపురి/సూర్యాపేట టౌన్

ఎంగిలి పువ్వు మొదటి రోజు సందర్భంగా బతుకమ్మ ఉత్సహం గా పాల్గొన్న కవలలు వెంపటి దాన్వి శరణ్య, వెంపటి దివిజ శ్రీ లు..వీరి తల్లిదండ్రులు వెంపటి శబరి నాథ్, మంజూష లు.సూర్యాపేట

తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ పండుగ

భానుపురి /సూర్యాపేట టౌన్

సూర్యాపేట పట్టణంలోని సద్దల చెరువు వద్ద నిర్వహించిన ఎంగిలిపువ్వు బతుకమ్మ వేడుకల్లో పాల్గొని ఆడపడుచులకు పండుగ సందర్భంగా నల్లగొండ- -ఖమ్మం--వరంగల్ పట్టభద్రుల శాసన మండలి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాది శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బతుకమ్మ పండుగ తెలంగాణ సం స్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజాపాలన ప్రభుత్వ తరపున బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు కల్పించినట్లు తెలిపారు. బతుకమ్మ వేడు కలకు విచ్చేసిన మహిళలకు ఎలాంటి అసౌకర్యం కలగ కుండా తగిన ఏర్పాట్లు చేసిన మున్సిపల్ సిబ్బం దిని, అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసిన పోలీసు శాఖ అధికా రులను, సిబ్బందిని వారు అభినందించారు.తెలం గాణ ఆడపడుచులందరికీ ఎంగిలిపువ్వు బతు కమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ ఉల్లా కౌన్సిలర్ డాక్టర్ రామమూర్తి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ

భానుపురి /సూర్యాపేట టౌన్

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకొని సూర్యాపేట మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాది తన నివాసంలో ఎంగిలిపువ్వు బతుకమ్మ సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలతో కలిసి వివిధ రకాల రంగురంగుల పూలతో బతుకమ్మను పేర్చి, సంప్రదాయ బతుకమ్మ పాటలు పాడుతూ పండుగ వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం సూర్యాపేట పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చిన బతుకమ్మ పండుగ ప్రకృతిని ఆరాధించే అపురూపమైన పండుగగా ప్రసిద్ధి చెందింది. పూలను పూజిస్తూ, ప్రకృతితో మమేకమై మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే ఈ పండుగ తెలంగాణ ప్రజల జీవన విధానంలో విశిష్ట స్థానాన్ని సంపాదించుకుంది. ఏటా ఆశ్వయుజ మాసంలో తొమ్మిది రోజులపాటు నిర్వహించే బతుకమ్మ వేడుకలు ఎంగిలిపువ్వు బతుకమ్మతో ప్రారంభమై సద్దుల బతుకమ్మతో ముగుస్తాయి. ప్రతి రోజు ప్రత్యేకమైన ఆచారాలు, సంప్రదాయాలతో బతుకమ్మను పేర్చి పూజలు నిర్వహించడం ఈ పండుగ ప్రత్యేకత. వివిధ రకాల పూలను అందంగా పేర్చి బతుకమ్మను రూపొందించడం, మహిళలంతా ఒకచోట చేరి వలయాకారంలో తిరుగుతూ జానపద గీతాలు ఆలపించడం బతుకమ్మ వేడుకల్లో ప్రధాన ఆకర్షణగా నిలుస్తుంది. ఈ పండుగ మహిళల మధ్య ఐకమత్యాన్ని పెంపొందించడంతో పాటు కుటుంబ బంధాలను, సామాజిక అనుబంధాలను మరింత బలోపేతం చేస్తుంది. ప్రకృతి ప్రసాదించిన పూలతో అమ్మవారిని పూజించడం ద్వారా ప్రకృతి పట్ల గౌరవం, పర్యావరణ పరిరక్షణ ప్రాధాన్యతను కూడా ఈ పండుగ చాటిచెబుతుంది. ఈ నేపథ్యంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాది మహిళలతో కలిసి బతుకమ్మను పేర్చి, సంప్రదాయ పాటలు పాడుతూ సంబరాల్లో పాల్గొనడం వేడుకలకు ప్రత్యేకతను తీసుకొచ్చింది. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవడంతో పాటు భావితరాలకు వాటి విశిష్టతను తెలియజేయడంలో బతుకమ్మ వంటి పండుగలు కీలక పాత్ర పోషిస్తాయి. మహిళలు తమ సంప్రదాయాలను కొనసాగిస్తూ పండుగలను ఉత్సాహంగా జరుపుకోవడం తెలంగాణ సాంస్కృతిక వైభవానికి నిదర్శనంగా నిలుస్తుంది. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాది జె న్యూస్ ప్రతినిధితో మాట్లాడుతూ సూర్యాపేట పట్టణ ప్రజలతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలందరికీ ఎంగిలిపువ్వు బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. బతుకమ్మ పండుగ ప్రతి ఇంటా ఆనందాన్ని నింపాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని కోరారు.

బుల్లెట్ ట్రైన్ సాధన ఉద్యమం లో అన్ని వర్గాలు భాగస్వాములు కావాలి

భానుపురి /సూర్యాపేట టౌన్

బుల్లెట్ ట్రైన్ సాధన దీక్షలో అన్ని వర్గాల ప్రజలు భాగస్వాములై ఉద్యమాన్ని మరింత ముందుకు తీసుకెళ్తే బుల్లెట్ ట్రైన్ సాధన సాధ్యమవుతుందని టీజేఎస్ జిల్లా అధ్యక్షులు గట్ల రమాశంకర్ తెలిపారు. శని వారం పట్టణంలోని బుల్లెట్ ట్రైన్ సాధన రిలే నిరాహార దీక్షలో 58 వ రోజు తెలంగాణ జన సమితి లీగల్ సెల్ నాయకులు పాల్గొనగా వారికి సంఘీభావం తెలిపి మాట్లాడారు. జాతీయ రహదారి 65 సూర్యాపేట మీదుగా అమరావతి చెన్నైకి వెళ్లాల్సిన రూట్ మార్చే కుట్రలను భగ్నం చేయుటకు ఉద్యమాన్ని ఉధృతం చేయాలని కోరారు. సూర్యాపేట అభివృద్ధి కి అడ్డుపడే వారు ఏ స్థాయిలో ఉన్నా అంతు చూడాల్సిందేనని పిలుపు నిచ్చారు. ఈ దీక్షలో నారాయణ కిరణ్ కుంచం చంద్రశేఖర్, కొలు కృష్ణారెడ్డి, తండు రాములు,భరత్ అనిల్, గోపి, సతీష్ ,సాగర్ రెడ్డి, సత్య నారాయణ రెడ్డి, భార్గవ్, యాకుబ్ రెడ్డి, ప్రేమ్ కుమార్, సుదర్శన్, శ్రీనివాస్ రెడ్డి గంగరాజు శ్రీనివాస్ మహేష్ గోవర్ధన్ పాల్గొనగా, సంఘీభావంగా కుంట్ల ధర్మార్జున్, తల్లమల హసెన్, చలమల నరసింహ, భూపతి రాములు సట్టు నాగయ్య బొమ్మగాని వినయ్, తదితరులు పాల్గొన్నారు.

ఢిల్లీలో సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు, కేంద్ర కమిటీ సభ్యులు ప్రజలను అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం

-సిపిఎం యాదాద్రి భువనగిరి జిల్లా కమిటి

భానుపురి/యాదాద్రి భువనగిరి

ఢిల్లీలో శాంతియుతంగా నిరసనలు తెలుపుతున్న సిపి ఎం జాతీయ ప్రధాన కార్యదర్శి పైన, పొలిటి బ్యూరో సభ్యులపైన, జాతీయ నాయకుల పైన, ప్రజలపైన ఢిల్లీ పోలీసులు విస్తృతంగా సాగించిన అణచివేతను, అక్రమ అరెస్టులను సిపిఎం యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ తరఫున తీవ్రంగా ఖండిస్తున్నామని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మ, బట్టుపల్లి అనురాధ తెలిపారు. ఇప్పటికైనా సీఈసీ జ్ఞానేశ్ కుమార్ వెంటనే రాజీనామా చేయా లని వారు డిమాండ్ చేసినారు. శనివారం భువనగిరి జిల్లా కేంద్రంలోని జగ్జీవన్ రామ్ చౌరస్తాలో ఢిల్లీలో సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు, కేంద్ర కమిటీ సభ్యులు, నిరసన కారుల అక్రమ అరెస్టులను ఖండి స్తూ నిరసన చేయడం జరిగింది. ఈ సందర్భంగా నర్సింహ, అనురాధ మాట్లాడుతూ పెద్ద ఎత్తున ఓటర్లను ఓటు హక్కుకు దూరం చేయడానికి, ఇతర ఎన్నికల సంస్కరణలకు దారితీసిన ఎస్ఐఆర్ ప్రక్రి యను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ న్యూఢిల్లీలోని వివిధ ప్రాంతాల్లో ప్రజలు నిరసనలు చేపట్టారని తెలిపారు. దీనికి భయపడిన కేంద్రంలోని మోడీ ప్రభు త్వం ఢిల్లీ నగరంలో వర్చువల్ కర్ఫ్యూ విధించడం, ఇంటర్నెట్ సేవలను నిలిపివేయడం, మెట్రో స్టేషన్లను మూసివేయడం, ఇతర రవాణా మార్గాలను నిలిపివే యడం వంటి అణచివేత చర్యలకు పాల్పడడం దుర్మా ర్గమైన చర్యలని విమర్శించారు. ఈ నిరసనలో పాల్గొన్న సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి ఎం.ఏ. బేబీ, పొలిట్‌బ్యూరో సభ్యులు కేరళ మాజీ ముఖ్య మంత్రి పినరయి విజయన్, త్రిపుర మాజీ ముఖ్యమంత్రి మాణిక్ సర్కార్, సీనియర్ నాయకు రాలు బృందా కారత్, పొలిట్‌బ్యూరో సభ్యులు బి.వి రాఘవులు, ఎం.వి. గోవిందన్, విజయరాఘవన్, విజు కృష్ణ, అరుణ్ కుమార్, మరియం దావలె, పార్ల మెంట్ సభ్యులు జాన్ బ్రిట్టాస్ తదితరులను జంతర్ మంతర్ వద్ద నిరసన తెలుపుతున్న సమయంలో పోలీ సులు అతిగా ప్రవర్తించి అరెస్టు చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. నరేంద్ర మోదీ ప్రభుత్వం ఈ విస్తృత ప్రజా నిరసనలకు వణికిపో తోందని ఈ చర్యలతో స్పష్టమవుతోందని తెలిపారు. ఇలాంటి అణచివేత చర్యలు ప్రజలను వీధుల్లోకి రాకుండా, పోరాటాలు చేయకుండా ఆపలేరని అన్నారు. ప్రజా స్వామ్య పద్ధతిలో నిరసన తెలిపే హక్కును అణచివే యడానికి ప్రభుత్వం ప్రయత్నించడం దాని భయాన్ని, ప్రజాస్వామ్య పాలనను నిర్వహించడంలో దాని అసమర్థతను బయటపెడుతోంది అన్నారు. ప్రజాస్వామ్యాన్ని, ఓటు హక్కును పరిరక్షించేందుకు ప్రజలు సాగిస్తున్న పోరాటానికి ఈ అణచివేత చర్యలు అడ్డంకి కాలేవని వారు తెలిపారు. మోడీ ఆనాడు ఇట్లర్ లెక్క ప్రవర్తిస్తున్నాడని, మరోమారు ఎమర్జెన్సీని ప్రవేశపెడు తున్నాడని విమర్శించారు. ఇప్పటికైనా అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని, జ్ఞానేష్ కుమార్ ను బర్తరఫు చేయాలని, సర్ ప్రక్రి యను ఆపివేయాలని, తొలగించిన ఓట్లను తిరిగి చేర్చాలని వారు డిమాండ్ చేశారు. లేకపోతే పెద్ద ఎత్తున దేశవ్యా ప్తంగా ఆందోళనలను ఉధృతం చేసి మోడీ ప్రభు త్వానికి తగిన బుద్ధి చెప్తామని నర్సింహ, అనురాధ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, కల్లూరి మల్లేశం, దాసరి పాండు, జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, మాయ కృష్ణ , దయ్యాల నరసింహ, నాయకులు ఈర్లపల్లి ముత్యాలు, బుర్రు అనీల్, ఎండి సలీం, గొరిగ సోములు, రాంబాబు, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమ ఆకాంక్షల సాధనకై నిరంతర పోరాటం చేస్తా... ధర్మార్జున్

భానుపురి /సూర్యాపేట టౌన్

తెలంగాణ ఉద్యమ ఆకాంక్షల సాధనకు,భారత రాజ్యాంగ విలువల పరిరక్షణకు నిరంతరం పోరాటం చేస్తానని. ఎన్నికల్లో కూడా పోటీ చేసి చట్టసభల్లో ఆ లక్ష్యంగా పనిచేస్తానని తెలంగాణ జన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు కుంట్ల ధర్మార్జున్ ప్రకటించారు. తెలంగాణ జన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా సూర్యాపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక మహావీర్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన అభినందన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత 35 సంవత్సరాలుగా ఎన్నో ప్రజా ఉద్యమాల్లో పాల్గొని శత్రుదాడులను పోలీసు నిర్బంధాన్ని తట్టుకొని నిలబడ్డానని జయశంకర్ సార్ కోదండరా సార్ మార్గదర్శకత్వంలో సుధీ ర్ఘ కాలం తెలంగాణ సాధన ఉద్యమంలో పనిచేశామని అన్నారు. ఇప్పుడు నాయకులుగా అధికారం చలాయిస్తున్న వాళ్ళు ఎవరు కూడా ఉద్యమంలో లేరని ఆయన అన్నారు. తెలంగాణ సాధన కొరకు మీటింగ్లు పెడుతుంటే అడ్డుకున్న వాళ్లే అవహేళన చేసిన వాళ్లే అధికార ఆర్భాటం అనుభవిస్తున్నారని ఆయన విమర్శించారు. తెలంగాణ ఉద్యమంలో యువతను సమీకరించుట కొరకు హాండ్ మైకు సైకిల్ మోటార్ కు కట్టుకొని తిరుగుతూ నియోజకవర్గ మొత్తం గ్రామ గ్రామాన మీటింగ్లు పెట్టామని పాదయాత్ర నిర్వహించామని ఆయన గుర్తు చేశారు. గత పదేండ్ల పాలనలో టిఆర్ఎస్ అనుసరించిన ప్రజా వ్యతిరేక అప్రజా స్వామిక అవినీతి పాలన కు వ్యతిరేకంగా తెలంగాణ జన సమితి పోరాటం నిర్వహించింది నాడు తెలం గాణ ఉద్యమంలో గాని కేసీఆర్ వ్యతిరేక ఉద్యమంలో గానీ అడ్రస్ లేని వాళ్లంతా నేడు అధికార శీ చెలయిస్తున్నారని ఆవేదన వెలిబుచ్చారు. 2028 ఎన్నికల్లో తెలంగాణ జనసమితి సూర్యాపేట నియోజకవర్గం నుండి పోటీ చేస్తుందని గెలిచి తీరుతుంది అని ఆయన అన్నారు. కార్యకర్తలు నాయకులు నిరంతం క్షేత్ర స్థాయిలో ప్రజాసమస్యలపై పోరాడాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కి మద్దతు ఇచ్చినప్పటికి ప్రజా సమస్యల పై పోరాడకూడదు అని ఏమిలేదు. ఖచ్చితంగా పోరాటం కొనసాగించాల్సిందే నని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన గట్ల జిల్లా అధ్యక్షులు గట్ల రమా శంకర్ మాట్లాడుతూ కార్యకర్తలను నిరంతరం అంటి పెట్టుకొని ఉండే ధర్మంజు నాయకత్వంలో పనిచే యడం తమకు ఎంతో ధైర్యాన్నిస్తుందని అన్నారు. యువజన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు నారాయణ కిరణ్ కుమార్ ముదిరాజ్ మాట్లాడుతూ ధన బలంతో వచ్చే జన బలం నిలబడదని ప్రజాపోరాటాల ద్వారానే జనాబలాన్ని నిర్మించుకోవచ్చని దానికి నిదర్శనమే ధర్మార్జున్ అని అన్నారు.